ఆకాశవాణి కేంద్రం హైదరాబాద్,

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 30.08.2024 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత న్యాయవ్యవస్థ , రాజ్యాంగంపై తనకు విశ్వాసం , గౌరవం ఉన్నాయని , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

2. రాష్ట్రంలో పద్మశాలీల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

3. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు మిలాద్ ఉన్ నబీ ప్రదర్శనలను సెప్టెంబర్ 19వ తేదీకి వాయిదా వేసేందుకు మిలాద్ కమిటీ అంగీకరించింది.

4. 2024 WAKF బిల్లుపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ ఈరోజు న్యూఢిల్లీలో సమావేశమవుతోంది.

**SUPREME COURT REVANTH REDDY**

భారత న్యాయవ్యవస్థపై తనకు గౌరవం, విశ్వాసం ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. దిల్లీ మద్యం విధానం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు బెయిల్ మంజూరైన అంశంలో ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో ముఖ్యమంత్రి సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. తన వ్యాఖ్యలను న్యాయవ్యవస్థను ప్రశ్నిస్తున్నట్టుగా ఆపాదించారని, పత్రికల్లో వచ్చిన వార్తలపై విచారం వ్యక్తం చేస్తున్నానని తెలిపారు. న్యాయవ్యవస్థ, దాని స్వతంత్రత పట్ల అపార గౌరవం , విశ్వాసంతో ఉన్నాయన్న ముఖ్యమంత్రి రాజ్యాంగం, న్యాయవ్యవస్థను అత్యున్నతమైనవిగా భావిస్తానని పేర్కొన్నారు. దిల్లీ మద్యం విధానం కేసులో భారాస ఎమ్మెల్సీ కవితకు మంజూరైన బెయిల్‌కు

సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై జస్టిస్ బీఆర్ గవాయి , జస్టిస్ కేవీ విశ్వనాథన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలను సంప్రదించి,లేదా రాజకీయల అంశాల ఆధారంగా ఉత్తర్వులిస్తామా అని ప్రశ్నించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వ్యాఖ్యలపై తాజాగా స్పష్టతనిచ్చారు.

DESK

PONNAM

రాష్ట్రంలో పద్మశాలీల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కట్టుబడి ఉందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని పద్మశాలి నగర్ లో రూ. 45 లక్షలతో నిర్మించే పద్మశాలి కమ్యూనిటీ హాల్ కు ఈరోజు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. . నేతన్నకు చేయూత కు సంబంధించి బకాయిలు విడుదల చేశామని .. చేనేత కార్మికులు ఉత్పత్తి చేసే ప్రతి వస్త్రాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. హుస్నాబాద్ లో చేనేత, జౌళి అభివృద్ధికి ప్రభుత్వపరంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై నివేదిక తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. షెడ్ల నిర్మాణం, మగ్గాలు, ఇతర అంశాల్లో ప్రభుత్వం తరఫున చేయూత అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

PTC SIDDIPET

HYDRA -HYD

హైదరాబాద్ రామ్ నగర్ లోని రాంనగర్ చౌరస్తాలోని మణెమ్మ కాలనీలో నాలాను ఆక్రమించి నిర్మించిన అక్రమ కట్టడాలను హైడ్రా ఈరోజు కూల్చివేసింది. నాలా ఆక్రమణలపై స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రెండు రోజుల క్రితం హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఈ ప్రాంతాన్ని పరిశీలించారు. దీనిపై నివేదిక సమర్పించాలని జీహెచ్ఎంసీ , రెవెన్యూ శాఖ అధికారులను ఆదేశించారు. నిర్మాణాలు అక్రమమే అని నిర్ధారించిన అనంతరం హైడ్రా అధికారులు ఈరోజు ఉదయం కూల్చివేతలు చేపట్టారు.

PTC – HYD

**ములుగు**

ములుగు జిల్లాలో కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం వద్ద దేవాదుల పంపింగ్ స్టేషన్‌ను మంత్రుల బృందం సందర్శించింది. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రాజెక్టు ఇంటెక్‌వెల్ , పంప్ హౌస్‌ను పరిశీలించారు. దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేయడంపై అధికారులతో మంత్రులు సమీక్ష నిర్వహించారు. కార్యక్రమానికి ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. 2025 డిసెంబర్ నాటికి దేవాదుల ప్రాజెక్టును అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

DESK

**RETIREMENT**

ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రంలో దీర్ఘకాలం సేవలందించిన కార్యక్రమ విభాగాధిపతి, డిప్యూటీ డైరెక్టర్ V ఉదయ శంకర్ రేపు పదవీ విరమణ చేస్తున్నారు. ఇంజనీరింగ్ డైరెక్టర్ R అఖిలాండేశ్వరి, అసిస్టెంట్ డైరెక్టర్ A L కుమార్, పదవీకాలం కూడా రేపటితో ముగుస్తుంది. దీర్ఘకాలం పాటు అందించిన సేవలకు గాను ముగ్గురు అధికారులను ఆకాశవాణి సీనియర్‌అధికారులు, సిబ్బంది ఈరోజు అభినందించారు.

MSL

హైదరాబాద్ గణేశ ఉత్సవాలు

మత సామరస్యానికి , ప్రశాంతతకు హైదరాబాద్ పేరు పొందిందని , దాన్ని మరింత పెంచేలా గణేష్ ఉత్సవాల నిర్వహణ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఉత్సవ కమిటీలు, మండప నిర్వాహకులు , ప్రభుత్వ అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి సూచించారు. గణేష్ ఉత్సవాల నిర్వహణపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు.

PN

**సంపూర్ణత అభియాస్**

కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో భాగంగా నారాయణపేట జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నవజాత శిశువులు మొదలుకొని 10 సంవత్సరాల వయస్సు పిల్లల వరకు 14 రకాల వ్యాధుల నివారణకు 11 రకాల టీకాలను ఉచితంగా అందిస్తున్నామని నారాయణ పేట జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ సాయిరాం ఆకాశవాణి కి వివరించారు.

... సౌండ్ బైట్ ...

PTC, WANAPARTHY

**మిలాద్-ఉస్ నబి**

మిలాద్-ఉన్-నబి ప్రదర్శనలను సెప్టెంబరు 19వ తేదీన నిర్వహించుకునేందుకు మిలాద్ కమిటీ ప్రతినిధులు అంగీకరించారు. మిలాద్ ఉన్ నబి ఏర్పాట్లపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం రాత్రి సమీక్ష జరిగింది. సెప్టెంబరు 7వ తేదీ నుంచి గణేష్ ఉత్సవాలు, 17న గణేష్ నిమజ్జనం ఉండటంతో మిలాద్ ఉన్ నబీ ప్రదర్శనలను వాయిదా వేసుకునే అవకాశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి , మంత్రులు మిలాద్ కమిటీ సభ్యులకు సూచించారు. ఈ అంశంపై చర్చించే బాధ్యతను మంత్రులు పొన్నం ప్రభాకర్ , శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి , ఎంఐఎం ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీన్ ఒవైసీ కి అప్పగించారు. సమీక్ష అనంతరం వారు మిలాద్ కమిటీ సభ్యులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. సెప్టెంబర్ 16న మిలాద్ ఉన్ నబీ వేడుకలు నిర్వహించి, ప్రదర్శనలను 19వ తేదీకి వాయిదా వేసుకోవడానికి మిలాద్ కమిటీ అంగీకరించింది.

PN

**WAKF**

2024 WAKF బిల్లు పై సంయుక్త పార్లమెంటరీ కమిటీ ఈరోజు న్యూఢిల్లీలో సమావేశం జరుపుతోంది. వివిధ భాగస్వాముల అభిప్రాయాలు సలహాలు సూచనలు సేకరించినందుకు

ఈ సమావేశం జరుగుతుందని లోక్సభ సచివాలయం తెలియచేసింది . 2024 వక్ఫ్ సవరణ బిల్లుపై పార్లమెంట్ సంయుక్త కమిటీని లోక్సభ ఎంపీ జగదంబిక పాల్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ బిల్లుపై ప్రజలు , స్వచ్ఛంద సంస్థలు, నిపుణులు, ఇతర సంస్థలతో సహా వివిధ భాగస్వాముల అభిప్రాయాలను కమిటీ ఆహ్వానించింది. సంయుక్త కమిటీ తొలి సమావేశం ఈనెల 22వ తేదీన జరిగింది 31 మంది సభ్యుల కమిటీలో లోక్సభకు చెందిన 21 మంది సభ్యులు రాజ్యసభకు చెందిన పదిమంది సభ్యులు ఉన్నారు. వక్ఫ్ ఆస్తుల నిర్వహణ , పరిపాలనలో లోపాలను తగ్గించి సమర్థత పెంచేందుకు ఈ బిల్లును రూపొందించారు. 1995 చట్టాన్ని సమీకృత నిర్వహణ సాధికారత సమర్థత అభివృద్ధి చట్టంగా పేరు మార్చాలని బిల్లులో ప్రతిపాదించారు. 2024 సవరణ బిల్లు హిందీ ఇంగ్లీష్ భాషల్లో లోక్సభ వెబ్ సైట్ లో అందుబాటులో ఉంది బడ్జెట్ సమావేశాల్లో లోక్సభలో ప్రవేశపెట్టిన ఈ సవరణ బిల్లును పార్లమెంటరీ సంయుక్త కమిటీ పరిశీలనకు పంపాలని నిర్ణయించారు.
NSD

KGBV

కస్తూర్బా గాంధీ విద్యాలయాలు కేజీబీవీలు విద్యా ర్థినులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కేజీబీవీ ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, విద్యాశాఖ అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాల ప్రాంగణాలలో దోమలు వృద్ధి చెందకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలల్లో మరమ్మత్తులు పూర్తి చేయాలని అన్నారు. విద్యార్థులు క్రీడలలో రాణించేలా ప్రతి కేజీబీవీ లలో క్రీడా పరికరాలను సమకూర్చుకోవాలని సూచించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను

గుర్తించి సబ్జెక్టుల వారీగా ప్రత్యేక తరగతులను నిర్వహించి , నైపుణ్యాలను మెరుగుపరచాలని ఆదేశించారు.

PTC NIRMAL

ప్రాజెక్టులు

ఎగువన కురుస్తున్న వర్షాలకు రాష్ట్రంలోని ప్రాజెక్టుల్లోకి వరద నీరు చేరుతోంది. రాజన్న సిరిసిల్ల జిల్లా శ్రీ రాజరాజేశ్వర స్వామి జలాశయం నుంచి గాయత్రి పంప్ హౌస్ ద్వారా 6,300 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వచ్చి చేరుతోందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. దిగువకు ఎల్ఎండి ప్రాజెక్టు ఐదు గేట్ల ద్వారా 14,600 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతుండగా , అన్నపూర్ణ రిజర్వాయర్ కు 6400 క్యూసెక్కుల నీటిని తరలిస్తున్నామన్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 318 మీటర్లకు గాను ప్రస్తుతం 313.02 ఉండగా, నీటి నిల్వ సామర్థ్యం 27.54 టీఎంసీలకు ప్రస్తుతం 16.43 టీఎంసీల మేర ఉందని తెలిపారు. ఆసిఫాబాద్ జిల్లాలోని వట్టి వాగు, కొమరం భీమ్ ప్రాజెక్ట్ వట్టివాగు ప్రాజెక్టు గేట్లు ఎత్తి నీటిని కిందికి వదులుతున్నారు. వట్టివాగు ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 239.5 మీటర్ల గాను 238.9 మీటర్లకు చేరుకుంది. ప్రాజెక్టులోకి 3500 క్యూసెక్కుల వరద నీరు వచ్చే చేరుతుండడంతో 3,4 నెంబర్ గేట్లను 1.0 మీటర్లు ఎత్తి 3600క్యూసెక్కుల నీటిని బయటకు వదులుతున్నారు. పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇంజనీరింగ్ అధికారులు సూచిస్తున్నారు.

PTC ASIFABAD, RAJANNA SIRICILLA